ఎంపీ కలిశెట్టిని అభినందించిన సిరిపురం తేజశ్వరరావు

ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని ఎంపీ కలిశెట్టిని కోరినట్లు ఇక్కడ మీడియాకు సిరిపురం తెలిపారు.

విశాలాంధ్ర - కొత్తూరు : విజయ నగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ను పాతపట్నం నియోజిక వర్గం బీజేపీ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు అభినందించారు , సోమవారం ఢిల్లీ నుండి స్వంతా నియోజిక వర్గానికి రావడానికి విమానం లో విశాఖ ఏయిర్ పోర్ట్‌కు ఎంపీ కలిశెట్టి చేరుకున్నారు ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్‌లో ఆయన్ని బీజేపీ నేత సిరిపురం కలిసి అభినందించారు వెనుకబడిన

ఆక్రమణలు తొలగించండి

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : కంచిలి మండలం అంపురం పంచాయతీ వైష్ణవి హొటల్‌కు ఆనుకుని ఉన్న సర్వే నెంబరు 116/1బిలో విస్తీర్ణం ఎకరా 12 సెంట్లు భూమిని సుమారు 20 సంవత్సరాల క్రిందట కంచిలి మండలంలో ఉన్న గుప్తా వద్ద చల్లా దశరధుడు కొనుగోలు చేసి ఉన్నారు. పైభూమిపై ఆరు షాపులను నిర్మించుకుని లక్ష్మీ కనకవల్లి ఇదే ప్రధాన జీవనాధారంగా బ్రతుకుతున్నారు. ఆరు నెలల క్రింతం ఒక షాపునకు అద్దెకు వచ్చిన దక్కత రవి, బడియా నాగేశ్వరరావు, పండిత దైవప్రసాద్‌లు లక్ష్మీకనకవల్లిపై దౌర్జన్యం చేస్తూ అద్దె ఇవ్వకుండా షాపును ఆక్రమించుకుని పక్కన ఉన్న ఖాళీ స్థలంను ఆక్రమించుకుని వీరిపై దౌర్జన్యానికి దిగుతున్నారని బాధిత మహిళ లక్ష్మీ కనకవల్లి అన్నారు. పై విషయం కంచిలి మండలం పోలీసులకు, మండల తహశీల్దార్‌కు అర్జీ పెట్టుకోగా మండల తహశీల్దార్ సీర హైమావతి పై విషయమై సమగ్ర దర్యాప్తు జరిపి పోలీసుల సహాయంతో షాపును పక్కన ఉన్న ఖాళీ స్థలం కంటైనర్ తొలగించి లక్ష్మీ కనకవల్లికి అప్పజెప్పడం జరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం అధికారులు మారడంతో పై ముగ్గురు మరల లక్ష్మీ కనకవల్లిపై దౌర్జన్యం చేస్తూ ఖాళీ స్థలంలో షెడ్డు నిర్మించుకుని గుండాలను పెట్టుకుని ఇక్కడి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారు. పై విషయం కంచిలి మండల తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. పై గుండాల నుంచి నన్ను రక్షించి ఆక్రహనకు గురైన స్థలాన్ని ఇప్పించగలరని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, సిపిఐ ఇచ్ఛాపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ సాలిన నారాయణస్వామి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ సభ్యుల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని ఆర్.బెలగాం కోలనీకి చెందిన కోన.గణేష్ (21) కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుడు పుట్టుగతో వికలాంగుడు. మృతుని కుటుంబం రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం.తల్లిదండ్రులు రోజువారి కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.కనీసం సొంత ఇల్లు కూడా లేదు.ఈ విషయం గ్రామ యువత ద్వారా ఎస్ జి ఎఫ్ సంస్థకు సంస్థకు తెలియపరచడంతో తక్షణ సహాయంగా గా సంస్థ నిది నుండి 6 వేల రూపాయలు, గ్రామ యువత 10 వేల రూపాయలు సంయుక్తంగా 16 వేల రూపాయల ఆర్థిక సహాయం ఎస్‌జిఎఫ్ సభ్యులు గ్రామస్తులు గ్రామ యువత చేతుల మీదగా మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ సభ్యులు మాట్లాడుతూ మరిన్ని స్వచ్ఛంద సంస్థలు,దాతలు సహృదయంతో ముందుకు వచ్చి గణేష్ కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

బద్దాయిపుట్టుగలో : మండలంలోని బద్దాయిపుట్టుగలో గల పొట్టివీధిలో నివాసం వుండే పొట్టి దుర్యోధన ప్రధాన్ కు ప్రస్తుతం నివాసం ఉండటానికి సరైన వసతి లేదు. నిరుపేద, రోజువారీ కూలీ చేసుకుని కుటుంబ పోషణ చేసుకుంటున్నారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా శాశ్వత నివాసం కోసం (రేకుల షెడ్డు) నిర్మాణం కోసం ఎస్ జి ఎఫ్ సభ్యులకు సహాయం కోరారు.ఎస్ జి ఎఫ్ సంస్థ తక్షణ సహాయ నిది నుంచి 7వేల రూపాయలతో ఇంటి పైకప్పుకు సిమెంట్ రేకులను అందజేశారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి మిగతా భవన నిర్మాణ సామగ్రి కోసం సహాయం అందించాలని గ్రామ యువత,ఎస్జీఎఫ్ సభ్యులు సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సభ్యులు,గ్రామ యువత,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలకు బాసటగా సోంపేట రోటరీ

డిస్ట్రిక్ట్ గవర్నర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - సోంపేట : ఏజెన్సీ ప్రాంతంలో గల సువాగ ఆశ్రమ పాఠశాలకు విద్యార్థులకు పరుపులతో పాటుగా ఫ్యాన్లు ఏర్పాటు చేసి సోంపేట రోటరీ క్లబ్ బాసటగా నిలవడంతో ఏజెన్సీ ప్రాంత వాసులు సోంపేట రోటరీ క్లబ్ సేవలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గత ఆదివారం రాత్రి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్.వి.సుబ్బారావు (దత్త) రోటరీ క్లబ్ ఇమేజ్ సమావేశంలో పలాస కాశీబుగ్గ, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం, విజయ నగరానికి చెందిన రోటరీ సభ్యులు చిన్నారులచే కూచిపూడి నృత్యంతో ఆహ్వానిస్తూ ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమానికి ముందుగా కంచిలి మండలం ఏజెన్సీ ప్రాంతమైన సువాగడ ప్రాంతంలో గల ఆశ్రమ పాఠశాల సందర్శించి పిల్లలకు వసతి గృహంలో పడుకునేందుకు 100 పరుపులు,పది ఫ్యాన్లు నిర్వాహకులకు రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ దత్త అందజేశారు. దీనిలో భాగంగా సోంపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ దుద్ది శ్రీనివాస్ 10 పరుపులతో పాటుగా పది ఫ్యాన్‌లను అందజేశారు. అనంతరం సోంపేట పట్టణంలో గత ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో జరిగిన రోటరీ పబ్లిక్ ఇమేజ్ సమావేశంలో రోటరీ ఫౌండర్ పోలారిస్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో రోటరీ ద్వారా చేపట్టనున్న సేవా కార్యక్రమాల ప్రణాళిక కోసం సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ పి.దినేష్‌కుమార్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎం.భాస్కరరావు, సోంపేట రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ దుద్ది శ్రీనివాసరావు, సెక్రటరీ పి.వి.కృష్ణారావు, ట్రెజరర్ రవికుమార్, శివశంకర రావు, డాక్టర్ ఈ లక్ష్మీ నారాయణ, దున్న రమేష్, రోటరాక్ట్ ప్రెసిడెంట్ జి.బెనర్జీతో పాటుగా పెద్దసంఖ్యలో వివిధ ప్రాంతాలకు చెందిన రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

భక్తుల దాహార్తిని తీర్చటం ఆనందదాయకం

లైన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు రవికుమార్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : భక్తుల దాహార్తిని తీర్చటం ఆనందదాయకమని లైన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవి కుమార్ అన్నారు. స్థానిక కలెక్టర్ బంగ్లా దారిలో గల సాయిగిరి బాబా ఆలయానికి లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ తరుపున భక్తుల సౌకర్యం కోసం ప్యూరిటీ కూలింగ్ ఫ్రిడ్జ్ ను వితరణ చేశామని రవి కుమార్ తెలిపారు. సాయి గిరి దేవ స్థానానికి భక్తుల తాకిడి అధికమైందని, వారిని దృష్టిలో ఉంచుకొని, వారి సౌకర్యార్థం దేవస్థానం సభ్యులు గుత్తు చిన్నారావుకు అందజేశామని తెలిపారు. భక్తులకు ఈ విధంగా సేవ చేసే భాగ్యం కలిగినందుకు ఆనం దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, జోన్ ఛైర్పర్సన్ బి. దేవ భూషణమ్, వైస్ ప్రెసిడెంట్ డి. విష్ణు మూర్తి, సభ్యులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్, జోగి భారతి, ఉమా కవి, పొడుగు. చరణ్, సాయిగిరి దేవస్థానం సభ్యులు గుత్తు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

భానుని ప్రతాపానికి నిర్మానుష్యంగా మారిన వీధులు

విశాలాంధ్ర - జలుమూరు : సోమవారం భానుని ప్రతాపం తీవ్ర రూపం దాల్చడం ఎండ ఏడిమి తటుకోలేక ప్రజలు భయాం దోళన చెందారు. సోమవారం ఉదయం 8 గంటల నుండి ఎండ వేడి అధికంగా ఉండడం మండల కేంద్రం సారవకోట ప్రధాన రహదారితో పాటు గ్రామంలో పలు రహదారులు నిర్మాణస్యంగా మారాయి. వీధులన్నీ ప్రశాంతంగా కనిపించాయి. ఇదే ఎండ ప్రభావం రెండు రోజులు ఉంటే కొన్ని ప్రాణాలు పైకి పోతాయని పలువురు భాగంగా అంటున్నారు.

ఎమ్మెల్సీ రామారావుకు అభినందనలు

విశాలాంధ్ర - రణస్థలం : సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులు తరుపున గెలుపునకు నిరంతరం కృషి చేసిన అంతమంది అభ్యర్థులు విజయాలు సాదించారు. ఈ విజయాలకు కష్టపడ్డ ఉత్తరాంధ్ర టీడిపి ఎమ్మెల్సీ, టీడిపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి, ఎంబిసి రాష్ట్ర అధ్యక్షులు దువ్వారపు రామారావుని ఉత్తరాంధ్ర జిల్లా టిడిపి రజక సాధికారక కమిటీ నాయకులు శ్రీకాకుళం పార్లమెంట్ రజక సాధికారక కమిటి రాష్ట్ర సభ్యులు నౌపడ రామారావు, విజయనగరం పార్లమెంట్ రజక సాధికారక కమిటి కన్వీనర్ గురజాపు రాము, విశాఖపట్నం రజక సాధికారక కమిటి రాష్ట్ర సభ్యులు రుంకాన నూకరాజు విశాఖపట్నం ఎమ్మెల్సీ నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపి దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ టీడిపిలో కష్ట పడిపనిచేసిన కార్యకర్తలకు పార్టీ తగిన గుర్తింపునిస్తున్నారు.

కింజరాపు ద్వయానికి కొత్తూరు టీడీపీ నేతలు స్వాగతం

విశాలాంధ్ర - కొత్తూరు : కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన కింజరాపు అచ్చంనాయుడు, కింజరాపు రామ్మోహన్ నాయుడు తొలిసారిగా స్వంత జిల్లాకు రావడంతో వారికి జిల్లా ముఖ ద్వారం వద్ద కలిసి స్వాగతం పలకడానికి కొత్తూరు టీడీపీ నాయకులు విశాఖకు వెళ్లారు వెళ్లిన వారిలో టిడిపి నాయకులు మాతల గాంధీ, ఎల్.భగవాన్ నాయుడు ఏ.అరుణ కుమార్, టీ.తిరుపతిరావు, ఏం.కృష్ణ, టీ. జగదేశ్వరరావు తదితరులున్నారు.

అన్ని దానాల్లోనూ.. అన్నదానం మిన్న

ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : సమాజంలో అన్ని దానాల్లోనూ అన్నదానం మిన్న అని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. త్రినాథ్ స్వామి మహోత్సవాల సందర్భంగా నగరంలోని ఫాజుల్ బాగ్ పేటలో ఉన్న రెడ్డిక వీధిలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ మీరు ఎదుటి వారికి ఎంత దానం ఇచ్చినా ఇంకా చాలు అనే మాట ఎందుకో కానీ మనీషి అనడు అని, కేవలం.. అన్న దానంలో మాత్రమే అప్పటి వరకు ఇక చాలు అన్నడం వింటామని చెప్పారు. కాబట్టి మనిషి కోరికను ఇక చాలు అని అనిపించే అన్న దానం చేస్తేనే దాతకు సంతృప్తి ఉంటుందని తెలిపారు. అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనదని పురాణాల్లో ఉందని పేర్కొన్నారు. ఎందుకంటే 'దానాలన్నింటిలో అన్నదానం గొప్పది'. ఇదే విషయాన్ని మన పెద్దలు కూడా చెబుతుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు రామిరెడ్డి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం డివిజనల్ యూత్ కో ఆర్డినేటర్‌గా గురుగుబెల్లి రఘునాథ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఖుర్దా రోడ్ లో నిన్న జరిగిన రైల్వే శ్రామిక్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.కె.ఫట్నహోని అధ్యక్షతన కేంద్ర స్థాయి ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేక కార్మిక సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో కావలి గ్రామానికి చెందిన గురుగుబెల్లి రఘునాథ్‌ను వాల్తేర్ డివిజనల్ యూత్ కోఆర్డినేటర్ గా నియమించారు. రఘునాథ్ లోకో పైలట్ (షంటర్)గా ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేర్ డివిజన్ లో పని చేస్తున్నారు. రఘునాథ్ తండ్రి గురుగుబెల్లి రాజేశ్వరరావు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(సి.పి.ఐ) శ్రీకాకుళం జిల్లా సహ కార్యదర్శి గా భాద్యతలు నిర్వహిస్తున్నారు. వామపక్ష భావజాలంగల కుటుంబనేపధ్యం నుండి వచ్చిన రఘునాథ్, పలు కార్మిక ఉద్యమాలలో పాల్గొని యువతకు నాయకత్వం వహించారు. కార్యక్రమంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి కె పటసహాని, జోనల్ అధ్యక్షులు పి వి జె రాజు, ఏ.ఐ.ఆర్. యఫ్ జోనల్ కార్యదర్శి బి దామోదరరావు, వాల్తేర్ డివిజనల్ కోఆర్డినేటర్ పప్పల రామ్మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహనరావు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి కొన్ని దశాబ్దాలు గడిచినా కార్మిక సంక్షేమం అంతంతమాత్రంగానే ఉందని, కార్మిక హక్కులను కాపాడుకునేందుకు, జరిగిన పోరాటాలలో యువత పాత్ర ఎంతయినా ఉందని, భవిష్యత్తులో రాబోయే కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు యువత కీలకపాత్ర పోషించనుందని, న్యూ పెన్షన్ స్కీం వంటి అనేక సమస్యలను పరిష్కరించాలని అందుకు యువత ముందుకు రావాలని పేర్కొన్నారు. అలాంటి యువతకు డివిజనల్ స్థాయిలో నాయకత్వం వహించే భాద్యత రఘునాథ్ కు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రఘునాథ్ తోటి రైల్వే కార్మికులకు వృత్తిపరమైన సమస్యలు నివారణకు, తమ హక్కుల పరిరక్షణకు సమయపాలన లేక ఎల్లవేలలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు.

బాబాయ్...అబ్బాయ్‌లకు ఘనస్వాగతం..తరలివచ్చి టీడిపి శ్రేణులు

విశాలాంధ్ర - రణస్థలం : కేంద్ర పౌర విమానయశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంత్రులుగా పదవీ భాద్యతలు చేపట్టి జిల్లాకు మొట్ట మొదటి సారిగా విచ్చేన సందర్భంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఆద్వర్యంలో జిల్లా ముఖ ద్వారమైన పైడి బీమవరం వద్ద ఘనంగా స్వావగతం పలికి భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం రణస్థలంలో ఉన్న మాజీ కేంద్రం మంత్రి స్వర్గీన కింజరాపు యర్రం నాయుడు విగ్రహానికి పూలమాల వేసి నివాలాలర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న టీడిపి నాయకులుతో పాటు ఎచ్చెర్ల నియోజకవర్గ ఉమ్మడి పార్టీ నాయకులు డిజిఎం ఆనందరావు, పిషిని జగన్నాథం నాయుడు, రౌతు శ్రీను, పిన్నింటి వెంకట బానోజీ నాయుడు, దుమ్ము అశోక్, ముప్పుడు సురేష్, ఇజ్జాడ శ్రీనివాసరావు, వెలిచేటి సురేష్, మన్నే వరహామూర్తి, దెయ్యం శ్రీనువాసరావు, బెండు మల్లేసు, రుప్ప రమేష్ నాయుడు,దర్మవరపు శంకరరావు, లంక ప్రభాకరావు, నౌపడ రామారావు, సిమ్మ సింహాచలం, దుబ్బ శివాజీ నాయుడు కార్యక్తలు భారీగా ర్యాలీ నిర్వహించారు.

అవకాశాలను సద్వినియోగపరుచుకోండి

ప్రిన్సిపాల్ డా.పులఖండం శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : డిగ్రీ పూర్తి అవగానే అందివచ్చిన అవకాశాలను సద్వినియోగ పరచు కుంటే మంచి భవిష్యత్ కు పునాది అవుతుందని, గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పులఖండం శ్రీనివాస రావు అన్నారు. కళాశాలలో జరిగిన జాబ్ మేళా ముగింపు కార్య క్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పి.జి తరువాత ఉద్యోగం కోసం ప్రయత్నం చేయటం కన్నా, డిగ్రీ పూర్తి అయిన వెంటనే ఇటువంటి వాటిలో పాల్గొని ఉద్యోగస్తులయి వృత్తి నైపుణ్యంలను పెంచుకొనే దిశగా కెరియర్ ను నిర్మించు కోవాలని అయన విద్యార్థులకు పిలునిచ్చారు. ఈ జాబ్ మేళా లో ఆరు ప్రముఖ సంస్థలు వివిధ హెూదాలలో ఉద్యోగాల భర్తీ కోసం పాల్గొన్నాయని , వందకు పైగా విద్యార్థులు జిల్లా, ఇతర ప్రాంతాలనుంచి వచ్చి పాల్గొన్నారనీ, వీరిలో అరవై మందికి ఈ సమావేశం లో నియామక పత్రాలు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల హెచ్.ఆర్ లు, సి. ఆర్. టి. ట్రైనర్ రవి, ఐ.క్యూ.ఏ.సి డా. మార్తండ కృష్ణ,ప్లేస్ మెంట్ అధికారి కె. బాల సుందర్,వంగ మహేష్, రాజకుమార్, బాలాజీ,మహేష్, ధన్వంతరీ, రమణమూర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జై హింద్ సేవా ఫౌండేషన్ ఔదార్యం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని శిలగాం గ్రామానికి చెందిన కాళ్ల తాతయ్య అనే వ్యక్తి ఇటీవల గ్రామం లోని చింతామణి ఆలయం పనులుకు వెళ్లి గ్రానైట్ పలకరాళ్లను తెస్తుండగా ప్రమాదవశాత్తు రాయిలు జారి పడి రెండు కాళ్లు ఏముకలు విరిగిపోయాయి. వైద్యానికి 10 లక్షల వరకు ఖర్చు అవుతుందనీ వైద్యులు తెలపడంతో ఆ కుటుంబం దాతలు సహాయం కోసం ఎదురు చూస్తుంది. విషయాన్ని తెలుసుకున్న జై హింద్ సేవా ఫౌండేషన్ సంస్థ సభ్యులు ముందుకు వచ్చి నగదు సేకరించి 16 వేల 500 రూపాయలు నగదును తాతయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. సంస్థ సభ్యులు వివిధ ప్రాంతాలలో వివిధ రంగాల్లో విధులు చేపడుతూ సంస్థ ఖాతాకు నిధిని అందించిన ప్రతీ ఒక్కరికీ ఆ కుటుంబం తరుపున జైహింద్ సేవ ఫౌండేషన్ సంస్థ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిలగాం గ్రామస్తులు, యువత, జైహింద్ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా నీలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మండలంలోని నౌపడలో నీలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, మహిళలచే కుంకుమ పూజ సహస్రనామచ్చన నిర్వ హించారు. మధ్యాహ్నం అన్నదాన కార్య క్రమం రాత్రి భజన కాలక్షేపం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ ప్రారంభమయ్యేనా..!

విశాలాంధ్ర - ఆమదాలవలస : కొత్తగా ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారం భించి ఐదు రూపాయలకే భోజనం, టిఫిన్ అందించనున్నట్లు సంబంధిత మంత్రి ప్రకటించారు. ఆమదాలవలసలోని అన్న క్యాంటీన్ భవనం ఐదేళ్లుగా మూతపడింది. దీన్ని ఎప్పటికి పునః ప్రారంభిస్తారని పేదలు ఎదురు చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విభజించిన తరువాత మొట్ట మొదటి సారిగా అధికారం చేపట్టిన తెలుగు దేశం అన్నా క్యాంటీన్లను ప్రారంభించి ఐదు రూపాయలకే భోజనం సౌకర్యం కల్పించారు. ప్రభుత్వం మారిన తర్వాత వైసిపి పాలనలో వాటిని మూసి వేశారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం గతంలో ఐదు రూపా యలకే భోజనం అందించిన అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. అప్పట్లోనే భవన నిర్మాణం కూడా జరిగింది. కండిషన్లో లేని అన్న క్యాంటీన్లను తిరిగి రిన్నోవేషన్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో భవనం మంమ్మతులు చేసి అందించేందుకు కొంత సమయం పడుతుందని తెలు స్తోంది. ప్రభుత్వం అందించే సబ్సిడీ భోజనాన్ని అన్ని ప్రాంతాల పేదలకు అందించి ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరుతున్నారు.

దారి మళ్లుతున్న పేదల బియ్యం ..

- సూత్రధారులు ఇంటి దొంగలే

- ఎవరి వాటాలు ఎంత...?

విశాలాంధ్ర - ఆమదాలవలస : చీకట్లో పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిపోతున్న విషయం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. ఇప్పటికే కొత్త ప్రభు త్వం కొలువు తీరింది. పౌర సరఫ రాల శాఖ మంత్రిగా నాదెండ్ల మనోహర్ గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో పౌరసరఫరాల గోదాం పరిశీ లించారు. మంత్రి పరిశీలనలో లోపాలు కనిపించడంతో పాటు పంచదార కందిపప్పు నూనె ప్యాకెట్లకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన బరువు కంటే క్వాంటిటీ తక్కువ ఉండడం మంత్రి స్వయంగా గుర్తించారు. అంటే పరిస్థితి ఏ విధం గా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క గుంటూరులో అనుకుంటే పొరపాటు రాష్ట్ర వ్యాప్తంగా పౌర సరఫరాల వ్య వస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పవ చ్చు. ఆమదాలవలస ఎంఎల్ఎస్ పాయింట్ నుండి బియ్యం అక్రమం గా తరలి పోయిన విషయం చర్చిని అంశంగా మారింది. పౌరసరఫరాల దుకాణాలకు పాయింట్ నుండి రేషన్ సరుకులు తరలించిన తర్వాత, మే ఆఖరి వారంలో ఈ బియ్యం రాత్రి వేళ తరలించినట్టు చెప్పుకుంటున్నారు. ఎప్పుడు సాయంత్రానికే ఎం ఎల్ఎస్ పాయింట్ తలుపులు వేసే అధికారులు ఆరోజు మాత్రం తమకు అనుకూలమైన కొందరి కళాశీలను వేచి ఉంచి మిగతా వారిని వెళ్లి పో మన్నట్టు సమాచారం. చీకట య్యాక ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి దా దాపుగా 60 బస్తాల బియ్యం తరలించినట్టు చెప్పుకుంటున్నారు. అక్ర మంగా తరలిస్తున్న బియ్యం విక్ర యాలు తరువాత వచ్చే మొత్తం ఎవ రి వాటాలు ఎంత అన్నది తేలకపోవడంతో ఒక్కసారిగా విషయం బయ టకు పొక్కింది. ఆమదాలవలస ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి ఆముదా వలస పురపాలక సంఘం లో ఉన్న రేషన్ షాపులతో పాటు మండలం లోని రేషన్ షాపులకు బూర్జ మండ లం లోని రేషన్ షాపులకు నిత్య అవసర సరుకులు పంపిణీ చేస్తూ ఉంటారు. ఆమదాలవలస పట్టణం గ్రామీణ షాపులకు 3,513.5 క్విం టాళ్ల బియ్యంతో పాటు బూర్జ మండలానికి సంబంధించి 1847 క్వింటాళ్ల బియ్యం సరఫరా అవుతుంది. వీటికి తోడుగా పంచదార కందిపప్పు లాంటి వి సరుకులు అందిస్తూ ఉంటారు. తరలించే బియ్యం ఎక్కడి నుండి వచ్చాయనే దానికి భిన్నమైన కథ నాలు వినిపిస్తున్నాయి. గోదాముల నుండి ఎంఎల్ఎస్ పాయింట్ కు లారీల ద్వారా బియ్యం తరలిం చే టప్పుడు వే బ్రిడ్జి ద్వారా తూకం వేసి తీసుకొస్తారు... అంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఎం ఎల్ ఎస్ పాయింట్ లో దించిన ప్పుడు కొంత బియ్యం తరగడంతో పాటు వే బ్రిడ్జి తుకవలో తరుగు పేరిట, డీలర్లకు ఇచ్చిన బియ్యం లో తరుగు చూపించడం ద్వారా వచ్చిన బియ్యాన్ని అక్రమంగా తరలి స్తుంటా రని ఒకపక్క మాట వినిపిస్తుండగా, లారీల్లో వచ్చేట ప్పుడు అదనంగా వచ్చిన అద్దు లెక్కల బియ్యమే తరలిస్తూ ఉంటా రని వాదనలు వినిపి స్తున్నాయి. ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి మే నెలలో తర లించిన బియ్యం వెనుక గుమస్తా తో పాటు అధికారి ప్రమేయంతో తర లి పోయినట్టు తెలుస్తుంది. రాత్రి సమ యంలో తరలించినప్పుడు పట్టణా నికి చెందిన ఒక రాజకీయ ప్రముఖు డు గుర్తించి తరలింపుపై ప్రశ్నించి నట్టు తెలుస్తుంది . ఆయనకి స్థానిక అధికారులు పొంతన లేని సమాదా నం చెప్పినట్టు సమాచారం. కళాశాల కొంతమందిని ఉంచడం మిగతా వారి ని పంపించడంతో వారిలో వారికి పడక విషయం బయ టపడింది. తరలింపు విషయం పట్ట ణంలో చర్చిని అంశంగా మారింది. ఈ విష యం పైన స్థానిక ఎమ్మెల్యే పాయింట్ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదిం చేందుకు ప్రయ త్నించగా స్పందించ కపోవడం ఆశ్చ ర్యకరం. బియ్యం తరలింపు వెలుగు చూసిన విష యాన్ని జిల్లా పౌరసర ఫరాల అధికారి శాంతి శ్రీ వద్ద ప్రస్తావించగా బియ్యం తరలింపు విషయం తన దృష్టికి ఏమీ రాలేదని చెబుతూ నే ఆ వెంటనే సమాచారం అందిస్తే పరి శీలించేవారుమని అన్నారు. విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని విచారణ జరుగుతారా అన్న ప్రశ్నకు మెసేజ్ పెట్టినట్టయితే పరిశీలి స్తామ ని జిల్లా అధికారి చెప్పడం ఆశ్చర్యకరం.

ఆదిత్యుని దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని సోమవారం ఉదయం సినిమా నిర్మాత మరియు మాజీ శాసనసభ్యులు వీవీవీపీ కృష్ణారావు (అంబికా కృష్ణ), సికింద్రాబాద్ రైల్వే ఏజీఎం పీడీ మిశ్రా లు కుటుంబసమేతంగా దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘన స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామి వారి జ్ఞాపికను ఆలయ ఈవో ఎస్. చంద్రశేఖర్ అందజేశారు. వీరితోపాటు ఆలయ జూనియర్ అసిస్టెంట్ బి ఎస్ చక్రవర్తి ఉన్నారు.

వైసిపి నష్టానికి కారణాలు ఎన్నో..?

స్నేహ బంధాలు తక్కువ.. శత్రుత్వాలు ఎక్కువ..!

విశాలాంధ్ర - పలాస/మందస : రాష్ట్రంలో ఇటీవల జరిగిన పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి ఘోర పరాజయం అనుభవించినప్పటికీ అధికారం కోల్పోయిన వైసిపి ఓటమికి గల కారణాలు బయటకు చెప్పటం లేదు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓటమికి గల కారణాలను ఆత్మ పరిశీలన చేయకుండా ప్రజలకు బటన్ నొక్కి డబ్బులు వేసినా ఓట్లు తమ పార్టీకి వేయలేదని ఓటర్లను తప్పు పడుతుండటం పట్ల రాజకీయ పరిశీలకుల్లోనూ, మేధావుల్లోనూ పార్టీ పరిస్థితి పట్ల చర్చ ప్రారంభమైంది. వైసీపీ ప్రభుత్వం ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసిన,ప్రభుత్వ ఆర్థిక వనరులు ప్రజల ఖాతాల్లోకి బటన్ నొక్కడం ద్వారా జమ చేసిన ప్రజలు ఎందువలన ఓట్లు వేయలేదన్న కారణాలను మాజీ సీఎం జగన్ బహిరంగంగా చెప్పకపోవడం పార్టీ సమావేశాల్లో సమీక్షలు చేయకపోవడం పట్ల ప్రజలు, పార్టీ శ్రేణులు నుండి విమర్శలకు దారితీస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసిపి ఘోరంగా ఓడిపోవడానికి ప్రజలు, మేధావులు రాజకీయ పరిశీలకులు రకరకాల కారణాలు చెబుతున్నారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు, ప్రభుత్వ పింఛన్ దారుల కుటుంబాలు, మెగా డీఎస్సీ ప్రకటన లేకపోవడంతో ఉపాధ్యాయ శిక్షణ పొందిన నిరుద్యోగులు, సకాలంలో ఉద్యోగ ప్రకటన లేకపోవడంతో నిరాశ చెందిన చదువుకున్న నిరుద్యోగులు తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యా విధానం అనుకూలంగా లేక ఈ వర్గాలు కూడా వ్యతిరేకించాయి. మద్యం ప్రియులకు కిక్ ఎక్కని నాసిరకమైన మద్యం రకాలు మునుపెన్నడు లేవని, గత ప్రభుత్వాల పాలనలో లేని విధంగా అత్యధిక ధరలకు అమ్మకాలు చేయడంతో మద్యం ప్రియులు వ్యతిరేకించారు. దీనికి తోడు కార్పొరేట్ సంస్థలు కూడా

తీవ్రంగా వ్యతిరేకించాయి. వ్యాపారుల్లో వ్యతిరేక భావం చోటు చేసుకుంది. పనులు చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక పోవడంతో అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ వర్గాలు కూడా వ్యతిరేకించారు. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజధాని ఏర్పాటు కాకపోవడం, రాష్ట్రంలో అభివృద్ధి పనులు సక్రమంగా లేకపోవడం 2024 ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు రుచించకపోవడం ఒంటి కారణాలుగా బయట చెప్పుకుంటున్నారు. రెడ్డి, కమ్మ, క్షత్రియ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు, కొప్పుల వెలమ తదితర ఓసి సామాజిక వర్గాలు, అగ్రవర్ణాలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయా సామాజిక వర్గాల నుంచి 70 శాతం ఓట్లు వైసీపీకి దక్కలేదని ప్రచారం జరుగుతుంది.నా బీసీ,నా ఎస్సీ, నా ఎస్టీ,నా మైనార్టీలంటూ వైసీపీ అధినేత జగన్ గత ఐదేళ్లుగా నినాదాలు చేసిన ఆయన పాలన పట్ల వ్యతిరేకతతో ఈ వర్గాలు కూడా తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్రంలో పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైట్లింగ్ చట్టం రాష్ట్రంలో అమలు చేయడంతో రైతాంగం ఆగ్రహానికి గురయ్యారు. ఉపాధ్యాయ రంగం వ్యతిరేకించే విద్యా చట్టాలు కూడా అమలు చేయడంతో ఈ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించారు. 2011 వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం

శ్రమించిన పార్టీ కార్యకర్తలు అభిమానులను పట్టించుకోకపోవడంతో పాటు అసెంబ్లీ నియోజక వర్గాల కార్యకర్తల సమావేశం కూడా స్థానికంగా నిర్వహించకుండా తాడేపల్లిలో నిర్వహించడం ఎమ్మెల్యేలు మంత్రులకు వైయస్ జగన్ దర్శనం దొరకకపోవడం, ఇంటర్వ్యూ ఇవ్వకపోవడం పాలనను ఆయన కోటరీకి అప్పగించడం వంటి కారణాలపై పార్టీలో తీవ్ర వ్యతిరేకత చోటు చేసుకుంది. నేరుగా ప్రజలతోనూ కార్యకర్తలను జిల్లాలోని ప్రభుత్వ యంత్రాంగంతో తత్సంబంధాలు లేకపోవడం, తన తండ్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనను అధ్యాయనం చేసి వైయస్సార్ పాలన కూడా కొనసాగించే చర్యలు లేకపోవడం గత ఐదేళ్లుగా రచ్చబండలు, ప్రజా దర్బార్లు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించకుండా కేవలం తాడేపల్లికి పరిమితమయారన్న ప్రచారం ప్రజల్లో నాటుకుపోయింది. ప్రధానంగా ఇసుక విషయంలో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ఇవే కాకుండా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఓటమికి ఇంకా కారణాలు లేకపోలేదు. గత ఐదేళ్ల వైసిపి పాలనలోని పలు రకాల వ్యవస్థల్లో మాజీ సీఎం కు స్నేహ బంధాలు తక్కువ శత్రుత్వాలు ఎక్కువ అని ప్రజలు పేర్కొంటున్నారు. కర్ణుడు చావుకు అనేక కారణాలు ఉన్నట్లుగా రాష్ట్రంలో వైసిపి ఈ ఎన్నికల్లో భారీ స్థాయిలో నష్టపోయింది.

తిరుమల శ్రీవారి భక్తులకు సౌకర్యాల కల్పన కొరకు అభ్యర్ధన

జెఈఓకి లేఖ రాసిన సామాజిక కార్యకర్త అప్పన్న

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : తిరుమేశుని శ్రీవారి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సంతబొమ్మాళి మండలము బోరుభద్ర గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గొణపు అప్పన్న కోరారు. ఈమేరకు లేఖ రాసినట్టు ఆయన చెప్పారు. ఇటీవల ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా భక్తులు ఎంతో పవిత్రంగా స్వీకరించే అన్నప్రసాదాల విషయంలో నాణ్యతా ప్రమాణాలు లోపించాయని భక్తులు తరచూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు.

చాలా మంది భక్తులు కొండపై ఉన్న ప్రైవేట్ హోటళ్లను ఆశ్రయించి అధిక ధరలు చెల్లించి భోజనాలు చేస్తున్నారు. తిరుమల కొండపై భక్తుల రద్దీకి సరిపడా వసతి గదులు అందుబాటులో లేవని. అన్ని రకాల దర్శన, వసతి టిక్కెట్లను మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో కేటాయించడంతో సామాన్య భక్తులు శ్రీవారి దర్శనానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీటితో పాటు వికలాంగులు, వృద్ధుల దర్శనం టిక్కెట్లను కూడా ఆన్‌లైన్‌లోనే జారీ చేయడం వలన కొండపై నేరుగా దర్శనం పొందాలనుకునే భక్తులు, మరో మార్గం లేక గంటల తరబడి ఉచిత దర్శన క్యూలైన్లలో నిరీక్షించాల్సి వస్తోందని అన్నారు.

అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లోని జిల్లా కేంద్రాల్లో టీటీడీ కళ్యాణమండపాలకు అనుబంధంగా వున్న సమాచార కేంద్రాల ద్వారా, ఆఫ్ లైన్ విధానంలో దర్శనం, వసతి, గదులు భక్తులు సులభంగా పొందేవారని, గత 5 సంవత్సరాలుగా వీటిని పూర్తిగా మూసివేయటం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారని. తిరుమల కొండపైకి వచ్చే సామాన్య భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కల్పించడంలో టీటీడీ యంత్రాంగం పూర్తిగా విఫలమవుతోందని అన్నారు. టీటీడీ నూతన కార్యనిర్వహణాధికారి గా భాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, టీటీడీ పాలనా వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అన్నప్రసాదాలు, లడ్డు ప్రసాదాల నాణ్యతను నిత్యం పర్యవేక్షించాలని. సామాన్య భక్తులకు దర్శనం మరియు వసతి సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పించాలని కోరారు. టీటీడీకి సంబంధించి భక్తులు సమర్పించే హుండీ కానుకలు, టీటీడీ నిధులను భక్తుల సౌకర్యాల కల్పనకు, తిరుమల క్షేత్ర అభివృద్ధికి మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విశాఖ చేరిన బాబాయ్, అబ్బాయ్

స్వాగతం పలికిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జిల్లా కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప జేస్తున్న కింజరాపు కుటుంబ వారసులు, బాబాయ్, అబ్బాయిలు.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా నియమితులైన, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీగా హ్యాట్రిక్ విజయం సాధించి కేంద్ర పౌరవిమానయాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన యూత్ ఐకాన్ కింజరాపు రామ్మోహన్ నాయుడు లు తొలిసారిగా జిల్లాకు విచ్చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం విశాఖపట్నం చేరుకున్న వారికి విమానాశ్రయంలో శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ హార్దిక స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన నాయకులు ఆయన వెంట పాల్గొని అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడులకు ఘన స్వాగతం పలికారు.

రైతులకు అండగా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - కవిటి : రైతులకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉంటుందని ఎన్డీఏ నాయకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం మండలంలోని మానిక్యపురం గ్రామంలో రైతులకు విత్తనాలు పంపిణీ ఎన్డీఏ కూటమి నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సరోజ్ కుమార్ జెన్న,మురళీ బిసాయి, దాశరథి బిసాయి, దుర్యోధన సాహు, విజయ్, చింతామణి, ఎన్డీఏ కుటమి నాయకులు, గ్రామ యువత, రైతులు పాల్గొన్నారు.